REGISTERED No. 1118.

ఆంధ్ర పత్రిక

ANDHRA PATRIKA DAILY.

ప్రతిదినము ప్రకటింపబడును

Post Box No. 212. 313187 Telephone No. 2544.

నంపుటము ౨౦ Vol. 20

చెన్నపట్టణము 1934-వ సం॥ జనవరినెల 17-వ తేది బుధవారము
(శ్రీముఖనామసంవత్సరము మాఘమాస శుద్ధ ద్వితీయ)
MADRAS WEDNESDAY 17th JANUARY 1934

నంచిక ౨౪౦ No. 240

ఆంధ్ర దినపత్రిక

ఆంధ్ర దినపత్రిక	పాడుగూరివారికి		
సంవత్సరమునకు	24	0	0
ఆఱుమాసములకు	12	0	0
మూడుమాసములకు	6	4	0
మాసమునకు	2	2	0
ఆంధ్ర దినపత్రిక	చెన్నపట్నంవారికి		
సంవత్సరమునకు	20	0	0
ఆఱుమాసములకు	10	0	0
మూడుమాసములకు	5	4	0
మాసమునకు	1	12	0

ఏజెన్సీవారిద్వారా తీసికొనువారికి
నెల 1-కి రు. 2 మాత్రమే

వారపత్రిక

సంవత్సర చందా 400
వారపత్రిక సంవత్సరమునకు తక్కువ చందాకు పంపబడదు

సంవత్సరాదినంచికలు

దినపత్రిక చందాదారులకు 100
వారపత్రిక " 100
చందాదారులు కానివారికి 200
నంచికల నంపుటకు తపాల ఖర్చులు ప్రతి 1-కి 060

భారతి
సచిత్రమాసపత్రిక

సంవత్సర చందా 600
అర్ధసంవత్సర చందా 300
విడిపత్రిక 080

మోహినీ తైలము

5 తు॥ నూనె గల సీసా 1-కి 0-12-0

స్త్రీపురుషులు వాడుటకు యోగ్యమైనది.

ఇది మనఃపరిశ్రమము చేయువిద్యార్థులు, ప్లీడర్లు ఉద్యోగస్థులు మొదలగువారికి సుఖనిద్ర, విశ్రాంతి నిచ్చును. సుందరుల మోహలావణ్యములకు ప్రాపకురులను మనోహరముగ పెంచి కాపాడును. ఈ తైలమునందు గల రమణీయమగు సువాసన చెప్ప నలవిగాదు. తలకు రాచి దువ్వుకొనిన, ఇరుగుపొరుగు వారలకు కూడ పరిమళము వ్యాపించును. తలలో చుండును పుట్టనియ్యదు. దీనియందు మనోహరమగు సువాసనద్రవ్యములను చేర్చి తయారు చేయించి వేలకొలది సీసాలు విక్రయించి పొగడ బడసియున్నాము. వేయేల, ఒకసారి పరిశీలించిన నిజము తెలియగలదు.

అమృతాంజనం డిపో
బొంబాయి — మదరాసు

అమృతాంజనము

అనగా నేమి?

తలనొప్పులనివారిణి
మరియు
దడగ్గు, జలుబు, పార్శ్వనొప్పులు, వాపు, దురద, బెణుకు మొదలైన వాటికి అద్భుతనివారిణి.

మైసూరు సహా మద్రాసు రాజధానికి యేజంట్లు:—
ఏ. బి. పారక్,
చైనాబజారు రోడు, మద్రాసు

తేలుమందు

వెల సీసా 1 కి రు 0-8-0

తేలుకాటువలన అపాయము లేదు గాని విశేషబాధ గలదు. తేలుకాటువలన విషము నెత్తురులో ప్రవేశింపదు. బాధ నరములవెంట పెద్దనరముదగ్గరనుండిలాగుట ప్రారంభించును. కుట్టినచోటును బండపారునటులు చేసిన, బాధ తగ్గును. ఈద్రావకము నసేళులు పరిశీలించి రి. ఇది మిగుల ఘాటు గలిగి నీటివలె నుండును. చెడకుండుటకుగాను రబ్బరుబిరడా గల సీసాలో మందు పోయబడినది. కుట్టినచోట కొంచెము మందు పోసిన, బాధ మాయమగును. మందును గలిగియున్న, తాము బాధపడక ఇతరులకు పుణ్యము గట్టుకొనవచ్చును. ప్రతియింట నుండదగినది.

అమృతాంజనము డిపో,
బొంబాయి, మదరాసు.

సుంధరమగు వెండి సామానులకు
శ్రీలక్ష్మిజ్యాయెలరికంపెని,
ఎన్నేని లక్ష్మీనారాయణచౌదరి
ప్రొప్రైటరు, బెజవాడ. 3

రత్నపురుషలేహ్యము

శుక్లనష్టము, వీర్యము పలుచబడుట, నడుము నొప్పి, కాళ్లుచేతులు లాగుట, నీరసము పోయి రక్తము, వీర్యముల వృద్ధిచేయును. 20 రోజులకు రు 1/- ఈశ్వర ఫార్మసీ, పాలకొల్లు.

పాలసుగంధిలేహ్యము

సవామేహము, మేహపొడలు, మచ్చలు, చర్మరోగములు, కీళ్లనొప్పులు మొదలగువాటికి రామబాణము. 20 తులముల డబ్బి రు. 1—4—0. వి. పి. ఛార్జి వేఱు. 2 డబ్బీలు చాలును.
పి.సి.ఏ. అండ్ కో, ఆయుర్వేదసమాజం,
పెరిదేపి—నెల్లూరుజిల్లా. 2

ALL INDIA SWADESHI TRICHUR 1932 EXHIBITION P.V.R&C. MADRAS. MEDICATED SNUFF

లోకప్రసిద్ధి పొందిన మదరాసు ముక్కుపొడి
గాటు కమ్మదనం సువాసన అన్నిటిలో ఈడు కానిది. ధర నెం. 1. పీ॥ 1-కి 4-0-0.
నెం2. 3-4-0. (120 తులములు)
ఆర్. ఎస్. సుగంధ ముక్కుపొడి
బ్రాహ్మిల్స్ డజన్ 1-కి 2-4-0
24 సోలం టిన్ను 1-కి 1-12-0
రైలుచార్జి పోస్టేజి ప్రత్యేక్యము.
విలాసము:—
పి. వి. రాజన్ అండ్ కో,
44, గోవిందప్పనాయకన్ వీధి, మద్రాసు.

ఉత్తమ గ్రంథములు

ఆంధ్ర బ్రహ్మాండపురాణము	5-0-0
ఆంధ్ర త్రిమద్రామాయణము నిర్వచనము. 8 సంపుటములు	12-0-0
7 సంపుటములు	14-0-0
ఆంధ్ర లలితోపాఖ్యానము	1-8-0
శ్రీ కృష్ణావతారత్త్వము. సకల పురాణములనుండి కృష్ణ కథలు గ్రహించి వ్రాయబడినది మంచిదైంది. 12 సంపుటములు	
ఒక్కొక్క సంపుటము	1-8-0
ఒక్కసారి కొనువారికి	16-0-0
హాలాస్యమాహాత్మ్యము	0-12-0
హనుమద్విజయము	0-8-0
బ్రహ్మపురాణము	4-0-0

జనమంచి శేషాద్రిశర్మ, కడప.

గుణమువెదనితుజన్మచేయువారికిరు౨౦౦/-బహుమానము
అత్యద్భుతకుష్ఠురోగనివారిణి
సమస్తకుష్ఠులుబాధియితరవ్యాధులుగ్యారంటీగాకుదర్చబడును
పూర్తివివరములకు—వెజ్జిఅంధ్రా (REGD)
గోపాలపురం (P.O.—వయా) కాత్తిపుడి (G.)

మహాత్మాగాంధీ మెచ్చిన సిరా ఇదుగో! శుద్ధ స్వదేశీ!

నీల్-కాల్

పాంటెక్కలములకు, శాశ్వతరికార్డులకు, కాపీప్రెస్సులకు, రబ్బరు స్టాంపులకు.
1,2,4,12,24 ఔన్సులు, నీల-కృష్ణ, ఎఱుపు, ఆకుపచ్చ, ఊదా, ప్రతిష్ఠ గల అన్నిరుకాణములలోను దొరకును. నీలం. ఆంధ్రులు "నీల్-కాల్"నే కోరవలెను.
ఆంధ్ర కళాపరిషత్—తెనాలి.

పిల్లల
లివర్ అండ్ స్ప్లీను
(కడుపులో, బల్ల, గడ్డ) వ్యాధులకు, లోకప్రఖ్యాతిచెందిన
డాక్టర్. జమ్మి వెంకటరమణయ్యగారి
ఔషధములనుపయోగింపుడు.
8, శాలైవీధి, మైలాపూరు, మదరాసు.

ఆంధ్ర బ్యాంకు లిమిటెడ్, బందరు

స్థాపితము 1923
హెడ్డాఫీసు:—బందరు.
బ్రాంచీలు:—కాకినాడ, హైదరాబాదు. బెజవాడ,
సబ్ ఆఫీసులు ఏలూరు, సామర్లకోట

దేశకాలపరిస్థితుల ననుసరించి వడ్డీరేట్లు డిపాజిట్లమీదను అప్పులమీదను యీ క్రందివిధముగ మార్చబడ్డమైనవి.

డిపాజిట్లు:—పిక్సెడు డిపాజిట్లు పన్నెండునెలలు వాయిదాకు 3%
సీజన్ డిపాజిట్లు:—మూడునెలలకు తక్కువగాకుండు వాయిదాలకు 3½%

మూడునెలలు, వారము నెలరోజులు, వాయిదాలకు మరియు డిపాజిట్లు పుచ్చుకొనబడును. వడ్డీరేట్లు రోజురోజు మారుచుండును కావున వివరము ఎప్పటికప్పుడు తెలుసుకొనుచుండవలయును.

అప్పులు (క్రిడెట్లు) పెద్దమొత్తములకుమాత్రమే	6%
సరుకుల హామీపై అప్పులు	6%
ప్రత్యేక యేర్పాట్లుపైన	5½%
బంగారునగల హామీపై అప్పులు రు 100 లు అంతకుపై మొత్తములకు	5%
అంతకుతక్కువ మొత్తములకు	6%

బందరు, 29-12-33.
దోర్బల శోభనాద్రిశాస్త్రి,
కార్యనర్శి.

ఉచితము:—ఆయుర్వేద చికిత్సాదర్పణము 2

ప్రశస్తాయుర్వేదౌషధముల గుణమును, ఇతర వైద్య విశేషములను తెలుసుకోగోరువారు 106 పేజీలు గల వైద్యగ్రంథమునకు వ్రాసినచో ఉచితముగా బడయగలరు. భీమగ్వర వేటూరి శంకరశాస్త్రి. ఎ. ఎం. ఎ. పి. ప్రధాన వైద్యులు.
ఆర్షరసాయనశాల, ముక్త్యాల(కృష్ణా)

వసంతకుసుమాకరము.

మధుమేహము, అతిమూత్రము, రాచపరుపులు, శుక్లనష్టము, నరముల బలహీనత, చిరకాలపు తెల్లపుసుమ సుఖవ్యాధులు జీర్ణించుటచే కలుగు మూత్రాశయ వ్యాధులు మొదలగు మేహరోగముల నివారణచేయు రాజౌషధము. రులం 20-0-0 228 ఔషధములు గలవు. కేటలాగు ఉచితము.
వెంకటేశ్వర ఆయుర్వేదనిలయము, చింతలూరు-ఆలమూరుపోస్టు, తూర్పుగోదావరి.

డాక్టర్ శ్రీపాదకృష్ణమూర్తిశాస్త్రి బెజవాడ

"ఆయుర్వేద గ్రంథములలో ప్రస్తుతము ఇట్టివి లేవని పొగడబడుచున్న"—ఆయుర్వేదౌషధ రత్నాకరం రు. 3-0-0 లు—ఆంధ్ర వైద్యరత్నావళి రు. 2-0-0—భస్మ ప్రకాశిక రు. 1-0-0 చికర సికిత్సాస్థానము రు 6-0-0 లు—అనుభవదీపిక రు. 1-0-0 కేటలాగు ఉచితము. (3)

స్టాండర్డు పర్ నేచర్ కంపెని, లిమిటెడ్
కోలాయి, మలబార్
పర్ నేచర్ కొనుటకు నరియైన మంచిజోగ

ప్రధానకార్యనిర్వాహకులు:—
మద్రాసు 34/35 జనరల్ పాటర్సురోడ్డు, పాంటురోడ్డు.
తిరుచినాపల్లి 11 ప్రొమెనేడ్ రోడ్డు, కంటోన్‌మెంటు యూనియన్ క్లబ్ ఎదురుగ.

పాళ్యపు వెంకటాచల పండితులవారి ఆయుర్వేదీయ సిద్ధౌషధములు

లోకామయహరకస్తూరిమాత్రలు

ఈమాత్రలను ప్రతిదినము తాంబూలముతోగాని, విడివిడిగాగాని 1-2 ను ఉపయోగించుచు వచ్చిన యెడల, నోరు చాలానేపు సువాసనగా నుండి, కఠినతరాహారములు జీర్ణమై, అంటువ్యాధులుచేరక, రక్తము దోషరహితమై వృద్ధియగును. పిల్లలుమొదలు మధుసలివారి వరకును శీతము, జలుబు, దగ్గు, గొరలు, చలిజ్వరము, జ్వరము, అగ్నిమాంద్యము, శీతవాతబాధ, మలబద్ధము మున్నగు ఇంక అనేకవ్యాధులు పరిహారమగును. వ్యాయామము చేయు నవకాశములేని స్త్రీపురుషులకు సంజీవి. 800 మాత్రల సీసా 1-కి 4 రు.

మహాభృంగామలకతైలము.

ఎండకు కండ్లువిడువను కాకుండుట, తలచేడిమి, కండ్లుమండుట, నిదురపట్టకుండుట, అకాలమందు తేమల వగైరా దీనిచే నయమగును. 4 ఔ సీసా అ 8, 8 ఔ రు. 1. మద్రాసులో ఏజంట్లు:—
షాయం & కో, 6 బందరువీధి, మద్రాసు.
వి. పి. ఆర్డరులకు విలాసము:- శ్రీ సీతారామస వైద్యశాల, మైసూరు. 3

కెంపులు, పచ్చలు, పొదిగిన నగలు వజ్రాలకు
వీకరిసి చబిల్‌దాస్ అండ్ సన్సు
సీమకమలములు, నగల వర్తకులు.
112, 113 చైనాబజారు, మద్రాసు. 1

లకోటా ప్రశ్నలు:- 5 ప్రశ్నలు వ్రాసి సీట్లు చేసి పంపిన కవరు చింపకయే పూజచేసి, ఫలితములు వ్రాసి మీ సీట్ల కవరును కలిపి రు. 1-5-0 వి.పి. పంపుదుము పంకర ఫలితము నెలలవారీ రు.1-8-0.
శ్రీ సరస్వతీ జ్యోతిషాలయం, నేమాని
సోమేశంశర్మ, దేవాలయంపేట, కాకినాడ.

నోటీసు

ఏంజెల్ ప్రావిడెంటు అష్యూరెన్సు సిండికేటు 321, తంబుశెట్టివీధి, మద్రాసు.

మా కంపెనియొక్క జెనరల్ బాడీ మీటింగు 29-1-34 తేది జరుగును. కాబట్టి యావన్మంది పాలసి హోల్డర్లు సదరు మీటింగుకు విచ్చేయ ప్రార్థితులు. యస్. నారాయణాచార్లు,
మేనేజింగ్ డైరెక్టరు.

ఆయిల్ ఎక్సు పెల్లర్లకు కావలసిన ప్రతి విడిభాగములున్ను, క్విల్ వారమ్సు డిఛార్జి, వారమ్సు కోకపాయింట్లు, బారల్ బార్సు స్పిల్టరుపంపులు మున్నగు సామాను లన్నియు మిక్కిలి చౌకధరలో దొరకును.
స్టాండర్డు ఆయిల్ ఎక్సు పెల్లర్లకు కావలసిన టెంపరింగుట్రఫులు చౌకధరలో అమ్మకమునకు సిద్ధముగ నున్నవి.
హిందూదేశ మంతటిలోను, శాస్త్రీయ పద్ధతులపై యీ సామానులు తయారుచేసి, స్వయముగా పరీక్షించి విక్రయించువారు వీరు మాత్రమే.
ప్రాక్టికల్ యింజనీరింగ్ కంపెనీ,
(లేట్ యింజనీర్సు జ్యోతిగాఘట్ & కో)
హెడ్ ఆఫీసు:
92-4 గిర్గాంరోడ్డు, బొంబాయి—4.

గజ్జితైలము

ఎండకాలము సమీపించగనే కుఱుపులు కూడ ప్రారంభ మగును. అందువలన జాగ్రత్తగా నుండుట మంచిది. మామంగు తీటలకు బహు చక్కగా బని చేయుచున్నది. ఏనుగపుండ్లను మూగతీటలను నివారించుటలో మాగజ్జిమందుపేరు గన్నది. తీటలుగలవారు ఉపయోగించి చూడండి. గార్యంటీగా నివారించుచున్నదని చెప్పగలము. డబ్బీ 1-కి నెల రు 0-4-0; వి. పి. సహా 0-9-0
అమృతాంజనము డిపో, మదరాసు.

ప్రపంచఖ్యాతిపొందిన మద్రాసు ముక్కుపొడి
ఆ. అప్పాదొరై మొదలియార్ అండ్ సన్.,
ధరలు:- స్పెషల్ ముక్కుపొడి పీళ,1ఓ,రు.3-8-0లు
సాధారణ ముక్కుపొడి ,, 1ఓ,, 3-2-0లు
పోస్టేజి, ప్యాకింగు,రైల్వే చార్జీలు ప్రత్యేకము.
మా ప్రాతినిధ్యములేని తావులందు ఏజెంట్లు కావలెను.
ఆ. అప్పాదొరై మొదలియార్ అండ్ సన్
39, పారిష్ వెంకటాచల అయ్యర్ వీధి పోస్టుబాక్సు నెం.189.
గిడ్డంగి నెం.55, ఆచారప్ప వీధి, మద్రాసు.

డిలక్సు లాంపు
—రజత దీపము—



అడుగుభాగము మిక్కిలి యాకర్షణీయముగ నుండును. దీని మధ్యభాగమంతయు రజతకారుని కళనైపుణ్యముయొక్క అపురూప నిదర్శనమనదగిన కాశ్మీరరకము అమోఘముగా రజతమ్మపై నగిషీ పనిచేయబడియున్నది. ఈ శిల్పమున కంతకును సుకుటాయమానముగ ఒక పట్టుకుచ్చు చుట్టును అమర్చబడియున్నది. ప్రతి మేజామీదను అలంకరించుటకు అర్హమయిన యొక చక్కని ప్రయోజనకరమగు వస్తువు.

2 సైజులలో చేయబడినది. 15" మరియు 18"

15" సైజు రు 45 లు 18" సైజు రు 55 లు.

షేడ్, స్లైకు, బల్బుతో సహా

ఉమ్మిడి రామయ్యశెట్టి గురుస్వామిశెట్టి కంపెనీ,-

నగలవర్తకులు 25, చైనాబజారు, మద్రాసు.



జే - వో - ఫోనులు

ప్రపంచఖ్యాతిగాంచిన "కొల్లారో" బ్రిటిష్ మేడ్ మోటారు నెం. బి. 80 యీ మిషనులో అమర్చబడినది. 5 సంవత్సరములు గ్యారంటి

నిర్మాణమునకు,నాణ్యతకు పేరెన్నికగన్న అద్భుతమైన మిషను. స్వకీయముగా ఆగుట, ప్రారంభించుటగలదు.

విడివిడిభాగములు మావద్ద నిలవయుండును.
ప్రాతినిధ్యములేని తావులందు ఏజెంట్లు కావలెను.
వాయిదాల పద్ధతిమీద విక్రయింపవచ్చును.
వివరములకు:—

జే - ఓ - ఫోన్ కంపెనీ., 2/15 లక్ష్మీదాస్‌వీధి, పి. టి. మద్రాసు.

కామినియా సువాసనసబ్బులు
ఉష్ణదేశములకు శ్రేష్ఠమైనవి

వివిధసువాసనలలో దొరకును

కామినియా వైట్‌రోజ్ సబ్బు

ఇది చాల శ్రేష్ఠమైన సబ్బు. దీనియందలి గులాబీ పుష్పముల సువాసన మిమ్ము నానందాబ్ధి నోలలాడింపగలదు. 3 బిళ్లల పెట్టె 1 కి ధర రు 1.

కామినియా చందనసబ్బు

మనోహరమైన చందనపు వాసన నిచ్చును. ఇది మృదుకచర్మమునకు చాల ఉపయోగమైనది. 3 బిళ్లలపెట్టె 1 కి రు. 1.

కామినియా ట్రాన్సుపెరెంటు గ్లిసరైన్ సబ్బు

సువాసనతోగూడిన స్వచ్ఛమైన సబ్బు. మృదువైన చర్మమునకు శ్రేష్ఠమైనది, 3 బిళ్లలపెట్టె 1 కి రు. 1.

కామినియా లావెండరు సబ్బు

లావెండరు పుష్పముల పరిమళము నిచ్చు మనోహరమైన సబ్బు. 3 బిళ్లలపెట్టె 1. కి రు.

దిల్ బహారు సబ్బు

చర్మమునకు వలయు ఆరోగ్యనియమముల ననుసరించి తయారుచేయబడిన సబ్బు. నిలువైన పుష్పములసువాసనతో గూడిన ఈ సబ్బు స్నానపుగదిని స్వర్గతుల్యముగ చేయును.

ఈ శ్రేష్ఠమైన సువాసనసబ్బును నేడే వాడిచూడుడు. 3 బిళ్లలపెట్టె 1 కి రు 1/-
వి. పి. చార్జీలు ప్రత్యేకము.

మద్రాసులో స్టాకు ఉంచువారలు : మెసర్సు. జె. ఎస్. సెయిట్ అండు కో.
సోల్ ఏజెంట్లు:— 68, పైక్రాఫ్టు రోడ్డు, తిరువళిక్కేణి, మద్రాసు.

ఆంగ్లో ఇండియన్ డ్రగ్ అండ్ కెమికల్ కంపెనీ
నెం. 285, జుమ్మా మసీద్, పోస్టుబాక్సు, 2082, బొంబాయి.

మహాత్ముని హరిజన యాత్ర

పాలఘాటు

కేరళమున మొదటి బహిరంగసభ పాలఘాటులో జరిగినది.

మ:—"మీరు హిందీకంటె యింగ్లీషు నేల శ్రద్ధగా చదివితిరి" అని మహాత్ముడు తన ఉపన్యాసమును కేరళభాషలో సభ్యులకు తెలుపుటకు చెంత నిలువబడిన ప్రముఖు నడిగెను.

ప్ర:—"అది అటుల జరిగినది."

మ:—"నేను సనాతనులతో భిన్నాభిప్రాయుడనుగా నుండియే నే డుదయమున కేరళమున ప్రవేశించితిని. అతిదారుణమగు నస్పృశ్యతకు శాస్త్రప్రమాణమును చూపుడని నేను సనాతనులతో పందెము వేసెదను. నాయాదీలను సనాతనులను కనులతో చూడగూడదట. నాయాదీలు చూడరానివారట" అని మహాత్ముడు చాల విచారమును వెల్లడించుచు నుడివెను.

పిమ్మట నొక యువకుడు వచ్చి మెడలో హారమును వేసి తాళపత్రముపైన వ్రాయబడిన సన్మానపత్రమును సమర్పించెను. ఒక బంగారు ఉంగరమును గూడనిచ్చి మహాత్ముని సంతకమును కోరెను. మహాత్మునకు పాలఘాటు తాలూకా బోర్డువారిచ్చిన సన్మానపత్రమును వేలము వేయుచు మహాత్ముడు కేరళభాషలో "అంనురుపయా (౯ రూపాయలు) ఒరువట్టం" అని అనగానే మహాత్ముడు కేరళభాషను మాటలాడినందులకు సభ్యులందరును గగ్గోలుగా నవ్వసాగిరి.

ఒక గుజరాతీప్రముఖుడు మహాత్మునిపటమును హెచ్చుమొత్తమునకు పాడెను.

గౌడరుసిక్చరుపాలెములో స్త్రీలసభకు మహాత్ముడు వెళ్లినపుడు ఒక ముసలమ్మ మహాత్ముని పూజచేయుటకు వచ్చెను. అపుడు మహాత్ముడామెగెడ్డమును పట్టుకొనగా నందరును కడుపుబ్బ నవ్వసాగిరి. స్త్రీలు ఒకరితరువాత నొకరు వేదికమీదికి వచ్చి నగల నిచ్చిరి. మొదట నొక ముసలామె వచ్చి ధనమును పూలదండను యిచ్చెను. తరువాత నొక ద్రావిడవనిత వచ్చి మట్టితో చేయబడిన మహాత్మునివిగ్రహము నిచ్చెను.

మ:—"నీవు బొమ్మలను తేగోరెదవా" అని అనగానే ఆమె యొక ఉంగరము నిచ్చెను. ఒక కేరళయువతి మహాత్మునకు సన్మానపత్రము నిచ్చెను.

మ:—నాకు బంగారుగాజులు కావలెను.

యు:—"దీనిని తీసుకోండి" అని ఆమె లజ్జయును సంతసమును ముప్పిరిగొనుచుండ నొక ఉంగరము నిచ్చెను.

మ—"హిందీభాషవచ్చిన పడుచులు లేరా?"

అని మహాత్ముడనగానే యొక యువతి హిందీభాషలో సన్మానపత్రమును సమర్పించెను.

మ—"నీకు హిందీవచ్చునా?"

యు—"రాదు"

మ—"అటులైన నీసన్మానపత్రమును నీవియ్యలేదు." అంతలో నొక కేరళకాంత కానుకను కను గొనివచ్చెను.

మ—నీకు హిందీవచ్చునా.

కాం—వచ్చును.

మ—"ఈ సన్మానపత్రమునుచదివి సభ్యులకు తెలుపవలెను," అని దాని నామెకిచ్చెను. అది అరవభాషలో వ్రాయబడుటచూచి "దీనిని నాకిచ్చిన అరవపిల్ల యెచ్చటనున్నది? దీనిలో వందేమాతరం అని గూడ వ్రాయబడెనే" అని మహాత్ముడనగానే ఆ బాలికవచ్చెను.

మ:—"నీవు దీనిని విక్రయింపవలెను."

ఒకడు—"దీనిని పిల్లయే కొనదలచెను గాని ఖరీదు బావల మీకిచ్చును."

మ—ఎవడిచ్చినను సరే

ఒక ముసలామె మహాత్మునకు పూజచేయుగా "నాకు బంగారుగాజులు కావలెనని" మహాత్ముడనెను. ఆమె సవినయముగా మహాత్మునకు నమస్కరించెను.

5 ఏళ్ల బాలిక మహాత్మున కొక సగనిచ్చెను. మహాత్ముడామె చేతిని పట్టుకొని తన చెంతకు లాగెను. ఆమె వేదిక చెంతకువచ్చి సభ్యుల వంక తిరిగి నిలువబడెను. ఆమె వెను తిరిగియే వేదికపై కెగురజూచెను. మహాత్ముడు పకపక నవ్వుచు ఆ బాలికను తనప్రక్కను నిలువబెట్టెను. "నీవుకూర్చుందువా?" అనిమహాత్ముడనగానే ఆమెకూర్చుండెను. ఈతాతా మనుమరాండ్ర చనువుచూచి సభ్యులు తెగనవ్వసాగిరి. మహాత్ముడుగూడ బిగ్గరగా నవ్వసాగెను. మహాత్ముడీసారిసంచారమును ప్రారంభించిన పిమ్మట నింత చనువుగా మెలగిన దీబాలికయొక్కటే. ఆమెనవ్వు నడచుకొనుచు కూర్చొనగానే మహాత్ముడొక ఫలము నిచ్చెను. ఆమె కొంచము సంశయించెను.

ఒకరు—తీసుకో అని కేరళ భాషలో చెప్పిరి. మహాత్ముడు పండునిచ్చి ఆబాలికపిఱుపై తట్టెను. ఆమెపండుతీసుకొని సగర్వముగా వేదికను దిగిపోయెను. మహాత్ముడు చాలమంది బిడ్డలకుపళ్లనిచ్చెను. ముద్దుగా వారి చెంపలపై కొట్టెను. వారందరును సంతసమును వెల్లడించిరి. ఈరీతిగా మహాత్ముడు పసిబాలురై పసిబిడ్డలతో నాడుకొనెను.

మ॥ "ఈమట్టిబొమ్మ (మహాత్ముని బస్టు) నెవరు కొందురు" అని మహాత్ముడనెను. ఒక బాలిక దాని నాసక్తితో చూడసాగెను. మహాత్ముడా బొమ్మ నా బాలికకిచ్చెను.

70 ఏండ్లు వయసుగల యొకతమిళస్త్రీ మహాత్ముని పాదములకు వంగి నమస్కరించి లేచుచుండగా, మహాత్ముడు తనచేతులతో నామెగడ్డమును పట్టుకొని "హా, హా, హా! అని బోసినోటితో నవ్వసాగెను. అందరును కడుపులు చెక్కలగునట్లు నవ్వసాగిరి.

కొడంకుంచి

గురవయ్యార్లకు జన్లుదారిలోనున్న కొడంకుంచిలో రోడ్డుప్రక్క నొకసభజరిగినది "ఇచట సభ జరుగు నని నాకు తెలిపియుండలేదు. మీరు సభను జరిపినపుడు నేను రాకున్న బాగుండదు. అస్పృశ్యతను రూపుమాపుడు." అని మహాత్ముడనెను.

మెట్టపాలెం

మెట్టపాలెంసభలో సన్మానపత్రములకు మహాత్ముడు ప్రత్యుత్తర మిచ్చెను. "ఇపు డొకసోదరి యీ సన్మానపత్రమును నా చేతి కిచ్చెను. ఈ పత్రము నీమె పురుషులపక్షమున నిచ్చియుండనిచో పురుషులు నాకు సన్మానపత్రము నియ్యాలే దని నేను భావించెదను. పురుషుల పక్షమున సన్మానపత్రములను సమర్పించుటకు తగినంత మనోబలమును కేరళమున లేనిచో వారు "ఉలవనాడు తాలూకాలోని స్త్రీ పురుషుల పక్షమున" అని అనకుండ "స్త్రీల పక్షమున" అని మాత్రమే వ్రాయవచ్చును. ఈ విషాదమును మీలో మీరే పరిష్కరించుకొనుడు. నేను దీనిని వేలమువేయునపుడు పురుషులు సిగ్గుపడునట్లు స్త్రీలు హెచ్చుమొత్తమునకుపాడవలెను. రూపాయలకు బదులుగా నగల నియ్యవచ్చుస్త్రీలలో నాగరకతముదరని ప్రదేశములో అనగా ఆంధ్రదేశమునను మదురాసులోను స్త్రీలు వేలములో సరకులను కొనినవగలనిచ్చిరి. సభ్యుల ముఖవైఖరి నేను గుర్తింపగలిగియుండలేదు" అని మహాత్ముడనెను. సభలో వేదికపైని రెండుదీపములు మాత్రమే యుండెను. ప్రజ లందరును చీకటిలోనే కూర్చుండిరి.

మ:—"మొదట స్త్రీలే పాటను ప్రారంభించవలెను. మీ యిష్టమువచ్చినంతకు పాడుడు. మీరు పాడనిచో పురుషులు దీనిని కొందురు. ఆలస్యము చేయకుడు. పురుషులుకూడ పాడవచ్చును." అని మహాత్ముడనెనుగాని చివర కొకస్త్రీయే దానినికొనెను.

తిరూరు

తిరూరు రైలుస్టేషనులో చాలమంది ప్రజలు చేరిరి. మహాత్ముడు నిద్రించుచుండెను. వారు నిశ్శబ్దముగా బండిచుట్టు నిలిచిరి. బండి యీలవేసి కదలుటలో మహాత్మునకు మెలకువ వచ్చినందున నత్రడు లేచి నిలువబడెను గాన వారు దర్శింపగలిగిరి. చూడజాలనివారా బండిలో నెక్కి మరుసటి స్టేషనులో చూచిరి. వారిలో మిక్కిలి హెచ్చుమంది మాపిలాలు(మహమ్మదీయులు).

ఎలత్తూరు

ఎలత్తూరుస్టేషనులో కొంద రుండిరి.

"మీలో గుజరాతీ లెవరైన నున్నారా?" అని ట్రెయినులోనుండి యొక రడిగిరి.

"ఉన్నారు."

మా॥ "ఉన్నచో హరిజననిధికి ధన మిండు." అని మహాత్ముడనెను. అంతలో బండి కదలినది. వారు పరుగెత్తి మహాత్మునకు ధనము నిచ్చిరి.

అఱక్కలు

అఱక్కలు స్టేషనులో చాలమంది చేరిరి. "దేవుదేవు" అని మహాత్ముడనెను.

మ:—"పణం కావలెను" అని మహాత్ముడనగానే వారు ధనమునిచ్చిరి. రైలుకు రెండవప్రక్క నొకడు నిలువబడి "జయ్ సీతారాం రామచంద్ర" అని అరచెను.

"రామచంద్రజీ పైసా దేవ్" అని మహాత్ముడనవ్వుచు ననెను. "నేను మధ్యాహ్నము మరల వచ్చెదను. పణమును సిద్ధముగా నుంచుడు" అని మహాత్ముడనెను.

"చిత్తము చిత్తము, రండి రండి" అని ప్రజలు అరచిరి.

పయ్యనూరు

పయ్యనూరులో వైద్యాలయమును ఆశ్రమమును మహాత్ముడు చూచెను. అచట కొందరు బిడ్డలుండిరి. "నావంక తిరుగుడు" అని మహాత్ముడని ఒక బాలుని తనవంకకు త్రిప్పెను. అచట ఉపాధ్యాయుడును వాడెమనుగూడ లేరు.

మ—:మీరేమైన చదివెదరా?" వారు "మాతృభూమి" అను పాటను పాడిరి.

మా:—"స్వామీజీ ఎక్కడ?"అనిఅడిగి అచట నొకమూల వేయబడిన మనలందు పైని మహాత్ముడు కూర్చొనెను. 12 ఏళ్ల బాలుడు హిందీలో సన్మానపత్రమును చదివెను.

మ:—"అచ్చా! లావు!" అని మహాత్ముడు దానిని తీసుకొనెను.

10 ఏళ్ల వయస్సుగల బాలురిద్దరు గాయత్రి మంత్రమును చెప్పిరి. 7 ఏళ్ల బాలుడు వేదవాక్యములను చదివెను. 12 ఏళ్ల బాలుడు భగవద్గీతలోని శ్లోకములను చదివెను. ఈ లోగా స్వామీజీ వచ్చెను.

"బాలికలమాట ఏమి" అని మహాత్ముడు స్వామీకి నడిగెను. అంతట కొంతమంది బాలికలు గూడ నొకపాటపాడిరి.

మ—"మీగృహము నెటుల నిర్మించితిరి, ఈ పాఠశాల నెటుల జరుపుచున్నారు. నేనేమైన చెప్పవలెనా?"

స్వా—"నాలుగు మాటలను చెప్పగోరెదను"

మ—"వీరికి హిందీవచ్చునా"?

స్వా—"కొద్దిగా"

"మీరు మీశరీరములను ఆత్మలను మనసులను మంచి స్థితిలోనుంపుడు."అని మహాత్ముడు ఇంగ్లీషులో తెలిపెను.

మహాత్ముడు బసలో నొక బల్ల మీద కూర్చొని యుండగా నొక యువకుడు కొన్నిరూపాయలు తెచ్చియిచ్చెను."కొద్దిమొత్తము తుమింపుడు నమస్కారము" అని ఆయువకుడనెను.

"ఇతని పినతండ్రి నల్లజండాల ఊరేగింపులను నడుపుచున్నాడు" అని ఒకడు తెలిపెను.

మ:—"అందులకు ప్రాయశ్చిత్తముగా నీవు దీని నిచ్చితివా?"

యు:—"నేను 1931 లో చెరసాలకు పోతిని. నాకులమువారు నన్ను వెలివేసిరి. నేను నంబూద్రీ బ్రాహ్మణకులజుడను."

పంటలు కోసినందున శుభ్రముగా నున్న పొలములో ఉదయమున 11 గంటలకు బహిరంగసభ జరిగినది. 4000 నుంది వచ్చిరి. చాలమంది గొడుగులు వేసుకొనిరి. అందరును నిశ్శబ్దముగా నుండిరి.

"మనము వీరిని యెండలో చాలసేపు కూర్చుండబెట్టగూడదు. ఎండలో సభను జరుపవలసివచ్చినందులకు నేను చాల చింతిలుచున్నాను. నేను రాగానే సభ జరుగునని నాకు తెలిపిరి. నేను ఉదయమున 7-30 కు వచ్చితిని. గాని నా రాక యిచటి ప్రచారకులకు తెలియదు. హిందువులందరును స్నేహభావమును కలిగియుండవలెను" అని మహాత్ముడు నుడివెను.

కన్ననూరు

కన్ననూరులో బహిరంగసభకు 15000 నుంది వచ్చిరి. వేలములో వారు బాగుగా పాడలేదు. "మీ పట్టణముపేరుకు తగినట్లు మీరు ధనమియ్యలేదు. "చాల సన్మానపత్రములను మాత్ర మిచ్చితిరి. పెద్ద మొత్తములు నియ్యనివారు యిపుడు పెద్ద మొత్తములకు వేలము పాడవలెను" అని మహాత్ముడు నుడివెను. సన్మానపత్రమును మహాత్ముడు వేలమువేసెను.

ఒకడు:—౯ రూపాయలు.

అంతకంటె హెచ్చుగా నెవరును పెట్టలేదు. మహాత్ముడు మరియొకవస్తువు తీసెను.

ఒకడు—"నినిమిదణాలు"

మ—"దీనిలో 2 రూపాయల విలగల వెండి యున్నది. సభ్యులలో కొందరు పరిహాస మొనరించిరి.

మరియొకడు—"ఒకరూపాయి"

మ—"ఇది చాల మోకైన గొడుగు"

ఒకడు—"ఇది ఖద్దరా?"

మ:—"ఇది ఖద్దరు స్వచ్ఛమైన స్వదేశీ"

మ:—"ఇది రంగువేసిన కర్రపల్లెము. ఇక నొక కర్రకోటును స్టాండుమాత్ర మున్నది."

కన్ననూరు బహిరంగసభలో మంచి యేర్పాటులు చేయబడెను. ప్రజలు తోసుకొని రాకుండ దళముగా అడ్డుకట్టిరి. మహాత్ముడు కారులో నెక్కుటకు వేదికపైనుండి దిగగానె ప్రజలు దడిని దాటి కారుకడకు పరుగిడిరి.అందువలన కొంత సేపయివరకును కారు కదలుటకు వీలుకాలేదు. ప్రజలు చాల శాంతముగాను క్రమముగాను పని చేసిరి. కారు నిరుపాదిగా నడుపబడెను.

(శిబిరమునందలి స్వకీయ విలేఖరి)

దుర్గామెడికల్ హాల్
గాంధీనగరం, బెజవాడ

గనేరియామిక్చర్
గ్యారంటీగా 3 రోజులలో కుదుర్చును.

(1) ఈ మందు సెగరోగములను నివారించి మూత్రము విడుచుచున్నప్పుడు గలుగు పోటు, మంట, చురుకును యింజక్షనులతోను పిచికారీలతోను నిమిత్తములేకుండ తప్పక కుదుర్చును.
సీసా 1 కి రు. 8-0-0.

ప్రదరాం

(2) స్త్రీలకు తఱచుగ సంభవించెడి శ్వేతరక్తస్రవములను మాన్పును. బహిష్టదోషమును నివారణచేసి ఋతుస్రావమును సహజస్థితికి తెచ్చి గర్భశోషమునకు ఆరోగ్యతా నిచ్చును.
వెల సీసా 1-కి రు 1-8-0.
పోస్టుఖర్చులు ప్రత్యేకము

పొడలకు తైలము

(3) ఈ తైలము తెల్లపొడలనేగాక యితర విధము లైన పొడలను గూడ పోగొట్టును. ఇంకను తామర, గజ్జి, కర్పాణి మొదలుగా గల అన్నివిధములైన చర్మవ్యాధులను పోగొట్టి చర్మమును మామూలుస్థితికి మార్చును.
డబ్బీ 1 కి రు. 1-0-0.

ఏజెంట్లు కావలెను. 3

మానసోల్లాసినీ
మాత్రలు
30 మాత్రలు 0-10-0
(పది అణాలు)

వెల సులభము! గుణ మధికము!!
(పోస్టుఖర్చులు ప్రత్యేకము)

శరీరములో ఉష్ణాధిక్యముచే కలిగెడి వైత్యశాకలకు ఈమాత్రలు దివ్యామృతము. అజీర్ణము, అరుచి, ఆవులింతలు, అగ్నిమాంద్యము, అతిదాహము, చిక్కిళ్లు, సర్వాంగములయందు జలతయము, పిక్కలు,పార్శ్వములు, శిరస్సు, వ్రేళ్లు, అస్థులు మొదలగు వానియందు కలిగెడి నొప్పులను పోగొట్టి దేహమును మంచి ఆరోగ్యమునకు దెచ్చును.

ఈమాత్రలు మేహవాతనొప్పులను వెంటనే మాన్పును. ఇందు అనేక ఓషధులు చేరినవి. అనుభవ ఔషధ మగుటచేతను పరమహంసక్రియ యని చెప్పవచ్చును. ఒకసారి వాడిచూచిన నిజము తెలియగలదు.

చిరునామా:—
ఆయుర్వేద వైద్యనిలయం
ఎలకుర్రు పోస్టు, నిడుమోలు,(కృష్ణాజిల్లా)

పులిగడ్డ వంతెనకు పునాదిరాయి వేయుట

రెవిన్యూమెంబరు క్యాంబెలుగారు శంకుస్థాపనచేసిరి

బెజవాడ, జనవరి 14:—

కృష్ణానదియొక్క పాయ యొకటి పులిగడ్డవద్ద కలదు. దాని కొక ఆక్విడక్టును వంతెనను నిర్మించుటకై పునాదిరాయి రెవిన్యూమెంబరగు సర్ ఆర్థిబాల్డు కాంబెలుగారిచే నేడు వేయబడెను. పులిగడ్డ బెజవాడకు 40 మైళ్లదూరములోనున్నది.

ఇక్కడ ఆక్విడక్టును నిర్మించి బందరుకాల్వలోనుండి యొకశాఖాకాల్వ యిచటి కృష్ణాయొక్క పాయ మీదుగా దివి సీమకు తీసికొనిపోబడును. అందువల్ల 42 వేల యకరములు సాగుఅగును.

బెజవాడ స్టేషనులో కాంబెలుగారు మద్రాసు మెయిలు దిగగానే డి. పి. డబ్లియు. అధికారులు యస్. యం. డౌలీమున్నగువారును, చల్లపల్లి రాజాగారును కృష్ణాజిల్లా కలెక్టరుగారు యి. సి. వుడ్‌గారును, స్టేషనువద్ద హాజరైరి. ఏలూరు కాల్వలో ఒక దొర బోటులోనికి కాంబెలుగారు వెళ్లి అచట ప్రాతఃకాలపు తేయాకు పానీయమును పుచ్చుకొనిరి. అచటనుండి మోటారుమీద పులిగడ్డకు వెళ్లిరి. ఇప్పుడు కట్టబోయే ఆక్విడక్టు కాల్వవల్ల సాగుకానున్న భూముల నన్నింటిని చూచుచు మోటారు మీద వెళ్లిరి. టి. యం. వెంకట్రామయ్యరుగారు (ఎగ్జిక్యూటివు ఇంజనీరు) యీఆక్విడక్టుపనికి పై అధికారము వహించి యున్నారు.

డి. పి. డబ్లియు. ఆఫీసర్ల తరపున డౌలీగారొక స్వాగతపత్రమును కాంబెలుగారికి సమర్పించిరి. దివిసీమలో పంపింగు ప్రాజెక్టువల్ల కలిగిన కష్టనిష్ఠురములను వివరించిరి. కృష్ణాజిల్లాలోని ఆయకట్టును వృద్ధిచేయుటకై కాంబెలుగారు పూనుకొని యుండిరి. ఆయకట్టును వృద్ధిచేయుటకు వారు తలపెట్టిన పనులలో ఇదియొకటియై యున్నది.

ఈ ఆక్విడక్టునకును యీ వంతెనకును కాంబెలుగారి పేరునే పెట్ట నిశ్చయించడమైనది.

కృష్ణా జిల్లా బోర్డువారుకూడ నొక సన్మానపత్రమును సమర్పించిరి.

పై రెండు సన్మానపత్రములకును కాంబెలుగారు ప్రత్యుత్తర మొసంగుచు నిట్లు చెప్పిరి:—

దేశమంతటను ఆర్థికదుస్థితి ప్రబలియున్నది. ధరలు తగ్గినవి. ఇటీవల జపానువారికిని ఇండియా ప్రభుత్వమునకును ఏర్పడిన వర్తకపు టాడంబిక వల్ల ప్రతి ధర కొంచెము హెచ్చుచున్నది. రైతుల ధాన్యమును మంచిధర పలికే ప్రాంతముల కనుమతి చేసికొనుటకై వలయు సౌకర్యములన్నింటిని గవర్నమెంటువారు కలుగజేయుదురు.

ఇటీవల గవర్నమెంటువారు శిస్తుల రిమీషను యివ్వడంవల్ల గవర్నమెంటు ఆదాయంలో 150 లక్షలు తగ్గినవి. కాని యీ రిమీషనువల్ల ఆర్థిక దుస్థితి స్థిరంగా తొలగిపోజాలదు. ప్రజలే యీ దుస్థితిని తొలగించుటకు కొంతవరకు పూనుకొనవలెను.

దివి సీమలో పంపింగు ప్రాజెక్టువల్ల సేద్యమయ్యే 42 వేల యకరములు గాక మరొక 42 వేల యకరములలో యీ ఆక్విడక్టు నిర్మాణమువల్ల సాగుకాగలవు.

శంకుస్థాపన జరిగినపిమ్మట సభ్యులందరును అచట వేయబడిన డేరాలలోనికి వెళ్లిరి. ఫలాహారములను చేసిరి.

అటుపిమ్మట కాంబెలుగారు డౌలీగారితో కలిసి మోటారుమీద బెజవాడకు 10 మైళ్లలోనున్న కేసరిపల్లికి వెళ్లిరి. అచట దొరబోటులో భోజనములు చేసిరి.

ఇటీవల బుడమేటివరదలవల్ల ఏలూరు కాల్వకును దాని సమీపములోని భూములకును కలిగిన నష్టమును కాంబెలుగారు చూచిరి. నేటిరోజంతా కేసరిపల్లిలోనుండి దొరబోటుమీద ఏలూరుకు రేపు ప్రయాణం వెళ్లెదరు. (ఆ. ప్రె.)

ది స్టాండర్డ్ బ్యాంకు ఆఫ్ ఇండియా లిమిటెడ్.

(ఇండియాలో ఇన్ కార్పొరేటు చేయబడినది)
హెడ్ ఆఫీసు:—
268, చైనాబజార్ రోడ్, మద్రాసు.
బ్రాంచీలు:—
మైలాపూరు, విజయనగరం, విశాఖపట్టణము, రాజమండ్రి, చిత్తూరు.

1933 సం॥ నవంబరు 1-వ తేదీనుండి ఫిక్సెడ్ డిపాజిట్లు యీ క్రింది విధముగా తీసికొనబడును.

6 నెలల డిపాజిట్లకు	5½%
1 సంవత్సరము డిపాజిట్లకు	6½%

ఒకసంవత్సరమునకు పైబడిగాని, రు 5000/-లకు మించిగాని చేయు డిపాజిట్లకు ప్రత్యేకపు రేట్లు యివ్వబడును.

వడ్డీ నెలవారిగా చెల్లింపబడును.

హెడ్ ఆఫీసు, బ్రాంచీలవారు కరెంటు, సేవింగ్సు బ్యాంకు డిపాజిట్లు కూడ సరళమైన రేట్లలో తీసికొందురు.

మిగిలిన వివరములకు దయచేసి హెడ్ ఆఫీసుకుగాని బ్రాంచీలకుగాని వ్రాసి కనుగొనుడు.

యం. మాధవన్ నాయర్ బి. ఏ.
మద్రాసు, 1-11-33. జనరల్ మేనేజరు.

వ్యాధి అనంతరము

ఏవ్యాధి యనంతరమైనను, మామూలు ఆరోగ్యస్థితి జెందుటకు మంచి పోషకపదార్థమును తీసికొనుట యవసరము. ఇట్టిసందిగ్ధావస్థయందు, వాటర్‌బరీసు కాంపౌండు మిక్కిలి సహాయకారి కాగలదు. దాని శరీరాభివృద్ధికర మగు పదార్థములు, కావలసిన పుష్టి నొసంగి, మామూలు ఆరోగ్య సౌభాగ్యము నొడగూర్చును. ఎరుపు నీలము రంగులుగల కాగితములచే చుట్టబడి విక్రయింపబడును. ఎరుపు సామాన్య బలవర్ధకప్రయోజనమునకు నుపయోగించును. 25 సంవత్సరములనుండి వైద్యులచే గృహపరుపబడి యున్నది.

WATERBURY'S
Compound

వాటర్‌బరీస్ కాంపౌండు

న్యూయార్కు యు ఎస్. ఏ. సెంటులూయిస్ A 4

పూర్ణయాత్ర! పూర్ణయాత్ర! పూర్ణయాత్ర

6500 మైళ్లు! 50 క్షేత్రములు! 68 దినములు!

3 వ తరగతి 1 కి రు 115. 2 వ తరగతి 1 కి రు 250. భోజనమునకు రు 28.

1934 సం॥ ఫిబ్రవరి 4 తేదీని వాల్తేరునుండి బయలుదేరును. మహాశివరాత్రికి రామేశ్వరమున, శ్రీరామనవమికి అయోధ్యయందు ఉందుము. శ్రీ కాశీక్షేత్రమున 9 దినములు మకాము. అనేక సువర్ణపతకములందిన మా కంపెనీవారు మాత్రమే ఇంతవఱకు ఆంధ్రదేశమునుండి స్పెషల్ రైలు నడిపింపగలిగిరి. త్వరలో పూర్తిటిక్కెట్టు సొమ్ము మాకుగాని మా ఏజంట్లకుగాని పంపగోరుచున్నాము. ఆలస్యమైనచో ఆశాభంగము కావచ్చును.

మా ఏజంట్లు:—

(1) మ॥రా॥రా యిమ్మిడిశెట్టి రామకృష్ణయ్యగారు, మర్చెంటు, బరంపురం, గంజాంజిల్లా.
(2) ,, ప్రత్తి కామయ్యశెట్టిగారు, ,, ఇచ్ఛాపురం ,,
(3) ,, వీరవిల్లి బుచ్చిఅబ్బాయిగారు ,, శ్రీకాకుళం ,,
(4) ,, నారాయణ వెంకటరమణయ్యగారి వెంకట చలమాజీగారు-మర్చెంట్సు, విజయనగరం, విశాఖపట్నంజిల్లా.
(5) ,, రేబాక సీతారామస్వామిగారు, ,, పొందూరు ,,
(6) ,, తీగల బాలగురువుగారు ,, కొత్తవల్స ,,
(7) ,, తిమ్మన గంగరాజుగారు, మునిసిపల్ చైర్మను, అనకాపల్లి ,,
(8) ,, పూసర్ల చినబ్రహ్మాజీగారు మర్చెంటు, చోడవరం ,,
(9) ,, నానుమర్ల వెంకట సుబ్బయ్యగారు ,, రాజమండ్రి తూర్పుగోదావరిజిల్లా
(10) ,, బద్దు సుబ్బారావుగారు ,, కాకినాడ ,,
(11) మెస్సర్సు ఇ. సుందరరాం అండ్ సన్సు, పబ్లిషర్స్, & బుక్ సెల్లర్సు, తెనాలి, గుంటూరుజిల్లా
(12) మ॥రా॥రా॥ మాదేపల్లి కృష్ణారావుగారు మర్చెంటు, బందరు, (మచిలీపట్నం)
(13) ,, మోటమర్రి సుబ్బారావుగారు ,, ,, ,,

వివరములకు:— జి. కే. మంగరాజు, ఆర్గనైజర్ లేక, ఆచంట బాపిరాజు, బి. ఏ. మేనేజరు.

పూర్ణయాత్రా స్పెషల్ ట్రెయిన్ సర్విస్ కంపెనీ,
విశాఖపట్టణము.

ఇమిటేషన్లు చూచి మోసపోకుడు!

మోసము లేదు! నాణ్యమైన సరుకు.

మైసూరు దసరా, బెజవాడ, కృష్ణాపుష్కర ఎగ్జిబిషనులందు వెండి బంగారుపతకములు గెలుపొందిన

త్యాగరాజ బంగారునగలు

T.M.J.W.

గాజులు	జత 1-కి	రు.	3-8-0
మెడగొలుసు	1-కి	,,	8-0-0
వంకివడ్యాణం	1-కి	,,	25-0-0

త్యాగరాజ మెటల్ జ్యూయలరీ వర్క్సు, 185 నైనాబజారు, మద్రాసు.

ఎంపైర్ ఆఫ్ ఇండియా

లైఫ్ ఎస్యూరెన్సు కంపెనీ లిమిటెడ్.

స్థాపితము 1897.

అభివృద్ధి సూచిక సంఖ్యలు.

తేది ఫిబ్రవరితో ఆంత్యమగు సంవత్సరమునకు	సంవత్సర రాబడి	లైఫ్‌ను, రిజర్వు ఫండును
1918	రు 20,62,000	రు 64,09,000
1928	రు 39,97,000	రు 1,98,92,000
1933	రు 70,17,000	రు 3,96,69,000

మైసూరు బ్రాంచి, 152, కమ్మర్షియల్ వీధి, బెంగుళూరు
మద్రాసు బ్రాంచి 9&10, పెకండులైనుబీచ్, మద్రాసు,
హైద్రాబాదు బ్రాంచి, తెలిఫోన్సీ బజారు హైద్రాబాదు (దక్కన్)

ఆంధ్రదేశవార్తలు

విలేఖకులకు హెచ్చరిక

మాకు వ్యాసములను, వార్తాలేఖలను బంపువారు ఈ దిగువసంగతులను గమనింపగోరెదము.

(1) వ్యాసములను, వార్తాలేఖలను బంపువారు సాధ్యమగునంత క్లుప్తముగ వ్రాసిపంపిన సంతసింతుము. ఎంత క్లుప్తముగ వ్రాసిన అంతమంచిది. విడి అక్షరములతో వేఱే కొకవైపున మాత్రము వ్రాయగోరెదము.

(2) ప్రచురింపబడని వ్యాసములను తిరిగిపంపుడని వ్రాయుచుందురు. ముందు బంపునపుడే తమయొద్ద నొక కాపీ యుంచుకొని పంపుట మంచిది. ప్రచురింపనివ్యాసములు తిరిగి పంపజాలము.

ఆం॥ పా॥ సం॥

నెల్లూరు

(స్వకీయవిలేఖరి)

అడవి పంచాయితీకోర్టు

నెల్లూరు, జనవరి 15:—

నెల్లూరు అడవిపంచాయితీకోర్టునకు నేడు ఉదయము నెల్లూరు తహసీలుదారు గారు ఎన్నికలు జరిపిరి. శ్రీయుతులు ఆనం సుబ్బరామరెడ్డి, బడ్డారం సుబ్బరామరెడ్డి, బడి నరసారెడ్డి, గానం చిన్నయ్య, దాసరి సుబ్రహ్మణ్యం, ధారా ఆదయ్య, మల్లి కోటయ్య, నెల్లూరు రంగారెడ్డి కైలాసం ఆదయ్యగార్లు యెన్నుకొనబడిరి.

శ్రీయుత ఆనం సుబ్బరామరెడ్డిగారు ఏకగ్రీవముగా అడవి పంచాయితీకోర్టునకు అధ్యక్షులుగా ఎన్నుకొనబడిరి.

జిల్లాబోర్డు మీటింగు

నెల్లూరు జిల్లాబోర్డు మీటింగు ఈ నెల 19 తేది జరుగునని తెలియుచున్నది.

నల్లూరు (రేపల్లె తాలూకా)

(స్వకీయవిలేఖరి)

గాంధిమహాత్ముని విగ్రహ స్తంభ ప్రతిష్ఠాపన

నల్లూరు, జనవరి 15:—

ఈ నెల 18 వ తేదీ మాఘశుద్ధతిథి గురువారము ఉదయం 9-30 గంటలకు రేపల్లె తాలూకా నల్లూరు గ్రామమున మహాత్ముని విగ్రహము నుస్థంభప్రతిష్ఠయును శ్రీయుత మాగంటి బాపినీడు చౌదరి (ఆంధ్ర హరిజన సేవాసమితి కార్యదర్శి) గారిచే జరుపబడును.

అంధ్ర బాలసరస్వతీ నిలయపు తృతీయ వార్షికోత్సవము

తత్సందర్భముననే ఆవాడు మధ్యాహ్నము 2 గంటలనుండి స్థానిక ఆంధ్ర బాలసరస్వతీ నిలయపు తృతీయ వార్షికోత్సవము కూడ జరుపబడును.

నూతనభవన శంకుస్థాపన

ఆనాడే మహాత్ముని స్తంభవిగ్రహ ప్రతిష్ఠానంతరం ఆ దివ్యస్థలమునందే నూతనభవన శంకుస్థాపన జరుపబడును.

పై ఉద్యమ శుభకార్యముల సందర్భమున పలువురు దేశనాయకుల ఉపన్యాసములుగూడ నుండునని తెలియుచున్నది.

భీమునిపట్టణము

(స్వకీయవిలేఖరి)

హరిజనోద్యమము

క్షత్రియ నారీశిరోమణియు హరిజనోద్యమాభిమానియునైన శ్రీమతి దాట్ల జానకయ్యగారు వారి స్వగృహమున నొక హరిజన స్త్రీని దాసిగ నియమించి తోటి శ్రీమంతులకు హరిజన పరిచారికలను నియమించుటకు మార్గో ప్రదర్శకులగ నున్నందులకు ఎంతయు సంస్తవనీయులు.

రామభావన ఋషి ప్రతిష్ఠ

ఈ ప్రాంతమునందలి పద్మసాలీ మహాజన సంఘమువారు రావాడగ్రామములో ఈ మాఘశుద్ధ పంచమీ స్థిరవారంబున అనగా 20-1-34 వ తేదీ శనివారము ఉదయము 9 45 గంటలకు నూతనముగా కట్టింపబడిన శ్రీ రామమందిరములో శ్రీ రామచంద్ర ప్రతిష్ఠయును, దానిప్రక్కను నిర్మింపబడిన దేవాలయములో తమ వంశమునకు మూలపురుషులను మునిశ్రేష్ఠులను నగు శ్రీ భావనా మహర్షులవారి ప్రతిష్ఠయును జరుపుటకు నిశ్చయించియున్నారు. చిరకాలమునుండి ఈ యుద్యమము నుసరించి కృషిసలిపి చేటికె కార్యసాఫల్యత నొందియున్న అముజూరు చిన అప్పన్నదాసుగారు బిక్కిలి ప్రశంసనీయులు.

తాడేపల్లిగూడెం వార్తలు

(ఒకవిలేఖకుడు)

తాడేపల్లిగూడెం, జనవరి 15:—

ఈ నెల 14వ తేదీని అనగా మకరసంక్రాంతి పండుగనాడు ఈ గ్రామములోని సాలిపేటలోని రమారమి 100 యిండ్లు పరశురామప్రీతి అయినవి. ఇందులో 1 పెంకుటిల్లు 10 యిండ్లకు మిద్దెలున్నవి. మిగతావి తాటియాకుల యిండ్లు. ఈ బందయిండ్లలోను నాలుగువందల కుటుంబముల వారు కాపుర మున్నారు. తాటియాకుల యిండ్లలోని వారల సామానులు పూర్తిగా కాలిపోయినవి. మంటల నార్పుటకు పోలీసువారు, సర్కారు ఉద్యోగస్థులు, గ్రామములోని యువకులు, చాల శ్రమపడి పని చేసినారు. పండుగ రోజున సంతోషాబ్ధి నోలలాడు చుండవలసిన సమయమున యిట్టి విషాదము తటస్థించుట చాల శోచనీయము. రమారమి పదివేల రూపాయల వరకు నష్టముండునని అంచనా వేయబడినది. ఈ రెండురోజుల నుండి, శ్రీ నర్మరాజు రైసుమిల్లు వారు నిరాధారులగు ప్రజలకు అన్నప్రదానము చేయుచున్నారు. గ్రామంలోని పెద్దలంతా ఈ రోజున ఈగ్రామపుస్తక భాండాగార భవనము వద్ద సభచేసి, ఈ బీదలగృహ నిర్మాణమునకు సాధనముల నరయుటకు కృషిజేయ నిశ్చయించిరి.

15-1-34 తేది మధ్యాహ్న 2-13 గంటలకు భూమి కంపించి 2 నిముషముల వరకు యిండ్లు, బల్లలు, మొదలగునవి అల్లలాడినవి. ఈ ప్రాంతవాసుల కిదియే ప్రథమ పర్యాయము.

మా గ్రామ సబ్ మేజస్ట్రేటుగారగు స్ట్రాన్లీ సుందరరాజన్ గారికి ఏలూరు బదలీ అయినది. వారిస్థానే మ॥ రా॥ రా॥ బలిజేపల్లి నరసింహం గారిని నియమించినారు. సుందరరాజన్ గారు యువకులయ్యును తమ యుద్యోగధర్మమును చాల చాకచక్యముగాను, ప్రశాంతముగాను నిర్వహించి రనుఖ్యాతిని బడసిరి.

అనకాపల్లి

(స్వకీయవిలేఖరి)

శ్రీ స్వామి వివేకానందుని జన్మదినోత్సవము

అనకాపల్లి, జనవరి 14:—

నిన్నటి శుక్రవారము శ్రీ హరనాథాశ్రమమందు మ॥ రా॥ నందివాడ సత్యనారాయణ పంతులుగారి అధ్యక్షతక్రింద సభ గావింపబడెను. శ్రీయుత మల్లవరపు సుబ్బారావుగారు, ఉప్పల శ్రీరామమూర్తిగారు, గ్రంథి వెంకటరమణయ్యగారు శ్రీవారి జీవితము, మతసేవ ఉపదేశ సారమును విపులముగా నుపన్యసించిరి. అధ్యక్షులు మాటలాడుచు స్వామివారి బాల్యదశయు, రామకృష్ణపరమహంసగారు స్వామివారికి యెట్లు గురువుగా నేర్పడిరో, అధ్యక్షులకు గురుశిష్యులపై గల ప్రేమ భక్తి విపులముగా నుపన్యసించిరి. అధ్యక్షులకు సభికులకు వందనము లర్పించి సభ ముగింపబడెను.

ఇండ్లు తగులబడుట

మా గ్రామ గవరపాలెములో సుమారు యిరువదియిండ్లు ప్రమాదవశమున తగులబడెను. ఆ యిరువదియిండ్లవారు చాల దీనవారు. తిమటకు తిండియు, కట్టుటకు గుడ్డయు లేనివారు. ఇండ్లు లేక మలమల మాడుచున్నారు. సహాయముకొరకు పురపాలక సంఘమువారికి మహాజరు పంపుకొన్నారు. ఉదార స్వభావులు వారికి సహాయము చేయవలెనని ప్రార్థన.

జీవకారుణ్య విజయము

మా తాలూకా గ్రామములలో గ్రామదేవత పండుగల సందర్భమున యెనుపోతు బలి మానివేయుటగాను శ్రీ చెముకు జమీందారుగారు వారి ప్రజలను శ్లాఘించుచూ నోటీసు జారీచేయించిరి.

శ్రీమాన్ ఉ. వే. న్యాయవేదాంత విద్వాన్ కారప్పంగాడు దేశికవరదాచార్య స్వాములవారు

మింటు స్ట్రీటు నెం 407 శ్రీమాన్ శింగం శెట్టి యతీంద్ర చెట్టిగారి ధర్మభవనము నందు ఒక సాధారణ సమావేశము 14-1-34 ఆదివారము సాయంత్రము 4 గంటలకు జరుపబడెను. ఆసభయందు శ్రీస్వాములవారి భక్తకోటిలో ఆనేకులు వేఱువేఱు భాషలయందు స్తోత్రపాఠములు చదివి వారుదీర్ఘాయుర్దాయులుగానుండునట్లుప్రార్థించిరి. శ్రీస్వాములవారు సుమారు, ఏడు సంవత్సరములపై చెప్పిన ధర్మభవనమునందే ఉపన్యాసములు రోజు జరిపి అనేకభక్తులను ఆకర్షించిరి. మఱియు శ్రీస్వాములవారు వారి జీవనమున తృప్తి చెంది ప్రపంచ విషయములను చాలించు కొనవలయునని కడపటి సమయమున తిరువాయిమొళి అను గ్రంథమును ఐదు సంవత్సరములు జరిపి పూర్తిచేసి వారి స్వగ్రామము తంజావూరు జిల్లాలో చేరిన కారప్పంగాడునకు వెళ్లి సుఖముగా తన కడపటి రోజులను భగవద్విషయమునందే పుచ్చవలయునని పోయిరి. (ఉ. వి.)

రైల్వేరాబడి 6 లక్షల అధికము

డిల్లీ, జనవరి 15:—

జనవరి 6వ తేదీతో అంత మయ్యేవారమునందు రైల్వేలరాబడి ఇంతకుముందు వారమునకన్న 6 లక్షలు అధికమయినది.

కూనూరులో మహమ్మదీయులు సభచేసి గౌ॥ సర్ ఉస్మానుగారు గవర్నరుగా నియమింపబడినందుకు అభినందించుచు తీర్మానించిరి.

మారిస్ కమర్షియల్ కారులు యిపుడు అన్నిటికన్నను శ్రేష్ఠమైనవిగా నున్నవి. మితవ్యయములో నెక్కువకాలము పని చేయునట్లుగా ప్రతికారు నిర్మింపబడినది.

పోడిమి వేగము నమ్మకము

1934 సంవత్సరమందలి 14 రకములు చాల తక్కువధరలలో దొరకుచున్నవి. ప్రతివ్యాపారమునకు తగిన ట్రక్కులుగలవు. కంట్రాక్టుదారులకు, అధలు వారికి లాభకరముగా నుండులాగున యివి మిక్కిలి విశాలముగా నిర్మింపబడుటచే ఎక్కువ సరుకు పట్టుటకు వీలుగానుండును. ఇంజను పనిచేయుటయందును చేసిస్ నిర్మాణములందును, నిర్దుష్టములై, కొన్నవారికి విశేషము లాభము నొడగూర్చు పనిగా నున్నవి.

డిస్ట్రిబ్యూటర్లు:

అడిసన్ అండ్ కో, లిమిటెడ్, మద్రాసు.

Serviced by:—

MORRIS INDUSTRIES (INDIA) LTD.
WORLI BOMBAY
Sole Concessionaires for
INDIA, BURMA AND CEYLON.

ఈ శీఘ్రసాధనముచే దంతములను మిక్కిలి తెల్లపరపుము

చిగుళ్ల వాపులకు కారణమగు విషక్రిములను వెంటనే సంహరించును. కొలినాస్‌తో మీపండ్లను తోమ మొదలిడుము. 3 రోజులలో 3 రకములుగా తెల్లదనమునకు వచ్చును. ఎక్కువ పరిశుభ్రముగ నుండును. కారణమిది. సాధారణేతరము అగు, టూత్ పేస్టులు చేయులేనిపని కొలినాస్ చేయగలదు. దానిని తోముచున్నప్పుడెల్ల బయలుదేరు నురుగు పండ్లమీద పాచి, మచ్చలు మున్నగునవి పోగొట్టుటే కాక, పండ్లసందు సందున ప్రవేశించి, దంతబాధ, చిగుళ్ల వాపులకు కారణభూతములగు విషక్రిములను సంహరించును. ఇట్లు మీకు గోచరమగు ఫలితములను కొలినాస్ యొసంగును. పరిశుభ్రమై తెల్లని దంతములు. ఆరోగ్యకరమగు చిగుళ్లు. ఇతర సాధనములను మాని, కొలినాస్‌తోనే పండ్లను తోముకొనుము ప్రతిదినము రెండుసార్లు ఒక పౌడిబ్రష్‌మీద అరఅంగుళపు ప్రమాణము గల ఈ టూత్ పేస్టుతో పండ్లను తోముము. అదియే పండ్లు ఎక్కువ తెల్లదనము, పరిశుభ్రతగలిగియుండుటకు సులభోపాయము. ప్రయత్నించి చూడుడు. 84 X

క్రొత్త ప్రత్యేకమైన కొలినాస్ బహుమాన పద్ధతి.

కొల్లినాస్ కార్టన్సు. ఆకర్షణీయములగు ఉచిత బహుమానములకొరకై భద్రపరచి యుండుడు.

ది మాడరన్ హిందూ హోటల్ ఆంధ్రభవన్



గాని బాగుగావచ్చు వసతి. ప్రత్యేకయేర్పాటులు బ్రాహ్మణులచే తయారగు భోజనములు పరమసుఖ రేట్లు. మంచి వసతులు ఆదరణగలవు. వ్యాపారస్థలములకు పబ్లిక్ ఆఫీసులకు అతిసమీపము.

ప్రొప్రయిటర్,
పి. యన్. రామారావు, 8, చిత్తరన్‌జన్ యవెన్యూ, కలకత్తా.

తంతి విలాసము "వకిలర్" ఫోను నెం 4050, బారాబజార్.